ఈ-పేపర్ తెలుగు డైలీ 8PM

# ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

బుధవారం 26, జులై 2023

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 26:** గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ నిన్న మూసారాంబాగ్ బ్రిడ్జ్ వద్ద పరస్థితిని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. దీంతో ఇయ్యాల బుధవారం అక్కడ పేరకు పోయిన వ్యర్థాలను సబంధిత సిబ్బంది శుభ్రం చేశారు. ఈ పనులను బీఆర్ ఎస్ నేత దూసరి శ్రీనివాస్ గౌడ్ దగ్గరుండి పరిశీలించారు.





దేశవ్యాప్తంగా హెవీ రెయన్స్.. పలు రాష్ట్రాలకు రెడ్ అలర్ట్

2



డల్లాస్, ఇస్తాంబుల్ చేస్తామన్నారు.. నగరాన్ని మురికికూపంగా మార్చారు..

కేసీఆర్, కేటీఆర్‌పై రేవంత్ ఫైర్

2



మోదీపై అవిశ్వాసం.. ఎన్డీఏ X ఇండియా

అవిశ్వాసానికి బీఆర్ఎస్, ఎంఐఎం మద్దతు తాము వ్యతిరేకమని వెల్లడించిన వైఎస్సార్సీపీ

2



బతుకమ్మకుంటలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

## బతుకమ్మకుంటలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పర్యటన

### ముంపు సమస్యలు పరిష్కరించాలని అధికారులకు ఆదేశం

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 26:** దాదాపు గత వారం రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అధికారులను ఆదేశించారు. ఇయ్యాల బుధవారం బాగ్ అంబర్ పేట బతుకమ్మకుంటలో వరద ప్రభావిత ప్రాంతంలో ఆయన క్షేత్ర స్థాయిలో పర్యటించారు. స్థానికులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. భారీ వర్షాల కారణంగా ఎగువ ప్రాంతాల నుండి డ్రైన్ల నుండి వచ్చే నీరు బతుకమ్మ కుంట ప్రాంతంలో నిలుస్తోందని స్థానికులు ఎమ్మెల్యేకు తెలపగా.. వెంటనే డ్రైన్లలో వ్యర్థాలు శుభ్రం చేయించి వరద నీరు సజావుగా వెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని సంబబంధిత అధికారులను ఆదేశించారు.

## సీఈ కాలనీ సమస్యలు పరిష్కరిస్తాం

### - ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 26:** బాగ్ అంబర్ పేట డివిజన్ సీఈ కాలనీ వాసులతో ఇయ్యాల బుధవారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. వారిని అడిగి అక్కడి సమస్యలు తెలుసుకున్నారు. కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదని, ట్రాఫిక్ సిగ్నల్స్ సరిగ్గా పనిచేయడం లేదని, కాలనీలో స్పీడ్ బ్రేకర్లు వేయించాలని, ప్రస్తుతం వర్షాల వల్ల వరద నీరు నిలిచి ఇబ్బందులు కలుగుతున్నాయని స్థానికులు తెలపారు. అలాగే కాలనీలోని పార్క్ ను అభివృద్ధి చేయాలని, కాలనీలోకి ఆర్టీసీ బస్సును ఏర్పాటు చేయాలని వారు కోరారు. వారి సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అక్కడికక్కడే అధికారులతో మాట్లాడారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.



సీఈ కాలనీ వాసులతో సమావేశమై సమస్యలపై ఆరా తీస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

దీంతో పాటు కాలనీలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్యే కాలేరు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు కాలనీ వాసులు ఉన్నారు



సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ వోసీని అందజేస్తున్న దూసరి శ్రీనివాస్ గౌడ్

## సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్‌వోసీ అందజేత

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 26:** నల్లకుంట డివిజన్ రత్నానగర్ చెందిన ఎం.హనుమంత్ రావు గుండె సంబంధిత వ్యాధితో భాద పడుతూ ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. మంత్రి హరీశ్ రావు సిఫారసుతో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.1లక్ష 25 వేల విలువగల ఎల్ వో సీని ఇయ్యాల గోల్నాక కార్పొరేటర్ క్యాంపు ఆఫీసులో బాధితుడి కుమారుడు అరుణ్‌కు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దూసరి శ్రీనివాస్ గౌడ్ అందచేశారు. ,

## చాయ్ తాగడానికి వెళ్తే.. కారు గుద్ది పోయింది

### పాపం వృద్ధురాలు మృతి..

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 26:** రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధురాలు మృతి చెందిన ఘటన అంబర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్ స్పెక్టర్ డి.అశోక్ చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి. బాగ్ అంబర్ పేట వినాయక్ నగర్ కు చెందిన ముత్యాలమ్మ (80) ఇయ్యాల బుధ వారం తెల్లవారుజామున 4.30 టైంలో చాయ్ తాగేందుకు అంబర్ పేట మెయిన్ రోడ్డు వినాయక్ నగర్ చౌరస్తా వద్ద కు వెళ్లి అక్కడ చెత్త పడేసి కింగ్స్ ప్యాలెస్ హెటల్ సమీపంలోని రోడ్డు దాటుతోంది. అదే సమయంలో రామంతపూర్ నుండి అంబర్ పేట వైపు అతివేగంగా వచ్చిన ఓ గుర్తుతెలియని కారు ఆమెను ఢీ కొట్టి వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన ముత్యాలమ్మ అక్కడికక్కడే మృతి చెందింది .ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



ముత్యాలమ్మ (ఫైల్)



**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 26:** ఓయూ డివిజన్ కొత్త ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన సుందరి సదయ్య ఇయ్యాల ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొత్త ఏసీపీకి ఎమ్మెల్యే వెల్ కమ్ చెప్పారు.

## నాకు రెండు సార్లు సీఎం అయ్యే అవకాశం వచ్చింది: వీహెచ్

**ఇయ్యాల్టి న్యూస్, కరీంనగర్ , జూలై 26:** యావత్ భారతదేశంలో ఏ పొలిటికల్ పార్టీ కూడా క్యాస్ట్ సెన్సెక్స్ చెస్తానని చెప్పలేదని, రాహుల్ గాంధీ మాత్రమే బీసీల గురించి మాట్లాడారని మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్ హనుమంతరావు అన్నారు. ఇయ్యాల బుధవారం కరీంనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. జనాభాలో అరవై శాతం ఉన్న బీసీలకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నరేంద్ర మోదీ ఓబీసీ ప్రధాని అయినప్పటికీ బీసీలకు న్యాయం జరగడం లేదని వీహెచ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 0.5శాతం ఉన్నవారే తెలంగాణలో పదవుల్లో ఉన్నారని, నరేంద్ర మోదీ బీసీ వ్యక్తి అయిన కుడా బీసీలకు న్యాయం జరగడం లేదని వీహెచ్ అన్నారు.కేంద్రంలో బీజేపీలో, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో బీసీ మంత్రులకు బీసీల గురించి అడిగే దమ్ము లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో అందరికీ సముచిత స్థానం దక్కుతుందని వీహెచ్ అన్నారు. కాంగ్రెస్ నేత పొన్నం ప్రభాకర్‌కు రిక్వెస్ట్ చేస్తున్నా.. మీకేమైనా నిరాశ ఉంటే సరిచెస్తామని వీహెచ్ అన్నారు. నాకు రెండు సార్లు ముఖ్యమంత్రి అయ్యే అవకాశం వచ్చిందని వీహెచ్ గుర్తు చేశారు. బీఆర్ఎస్ శాసనసభ్యుడు తన పేరు మీద భూములని అఫిడవిట్‌లో రాయకుండానే రైతుబంధు ఎలా తీసుకున్నాడని వీహెచ్ ప్రశ్నించారు. కేసీఆర్.. నీ శాసన సభ్యుడే నీకు మోసం చేశాడని అన్నారు. మంత్రులు మీ అవినీతిని చూసుకోండి.. ప్రజలు అంతా గమనిస్తున్నారని వీహెచ్ హెచ్చరించారు.





**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 26:**

గోల్నాక డివిజన్ బిజెపి కన్వీనర్ మూల రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఇయ్యాల బుధవారం వడ్డెర బస్తీ, అన్న పూర్ణ నగర్ తదితర ప్రాంతాల్లో ఆ పార్టీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్. ఎన్ గౌతమ్ రావు తో కలసి పర్యటించారు.ఇంటింటికి తిరుగుతూ డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు దరఖాస్తు చేసుకున్న ప్రజలను కలిసి వివరాలు సేకరించారు..కేసరి నర్సింగ్ రావు యాదవ్, మోత్కుల శ్యామ్ రాజ్, ఆర్ వి ఎల్ రమేశ్ ,జంగయ్య, హరి, కే సునీల్ కుమార్, పి. రాకేష్, చంద్రకళ, కిరణ్, నిఖిల్ రాజ్ తదితరులు ఉన్నారు.

## భార్య గొంతు కోశాడు..పారిపోయాడు...

### అయినా సేఫే... అంబర్‌పేట పీఎస్ పరిధిలో ఘటన

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 26:** భార్య వదిలి వెళ్లి తల్లి గారింట్లో ఉంటోందని కక్షపెంచుకున్న భర్త .. భార్యపై కత్తితో దాడికి దిగి గొంతు కోసి పారిపోయాడు. ఈ ఘటన అంబర్‌పేట పీఎస్ లిమిట్స్‌లో జరిగింది. ఇన్ స్పెక్టర్ డి.అశోక్ చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి. గోల్నాక శాంతి నగర్ కు చెందిన జ్యోతి (32) హెచ్ డి ఎఫ్ సీ బ్యాంకులో ఉద్యోగి... ఈమె పెండ్లి 2012లో రామంతపూర్‌కు చెందిన రమణాచారి తో జరిగింది. వీరికి ముగ్గురు కూతుర్లు.. కాగా గత కొంత కాలంగా ఆమెను భర్త రమణాచారి మానసికంగా శారీరకంగా వేధింపులకు గురి చేస్తు న్నాడు. దీంతో గత ఆరు నెలల క్రితం తమ కుమార్తెలతో కలిసి గోల్నాక శాంతినగర్ లోని ఆమె అమ్మగారింట్లో ఉంటోంది. దీంతో కక్ష పెంచుకున్న రమణాచారి గత 24వ తేదీ అర్ధరాత్రి మాట్లాడేది ఉందని భార్య దగ్గరికి వచ్చాడు. తన వెంట తెచ్చుకున్న కత్తితో ఒక్క సారిగా మెడ పట్టుకొని గొంతు కోసి అక్కడి నుంచి పారిపోయాడు. వెంటనే జ్యోతిని కుటుంబ సభ్యులు స్థానిక దుర్గాబాయి దేశ్ ముఖ్ దవాఖానలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతుంది. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉంది..కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.






ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

# 1,520 మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ పోస్టులకు నోటిఫికేషన్...

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 26:** తెలంగాణ వైద్య, ఆరోగ్య శాఖ మరో 1520 పోస్టులను భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చింది.

ఇప్పటికే 1800లు పైగా నర్సింగ్ సిబ్బంది, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు భర్తీకి శ్రీకారం చుట్టిన సర్కారు.. తాజాగా కుటుంబ, ఆరోగ్య సంక్షేమ శాఖ కమిషనర్ విభాగంలో ఖాళీగా ఉన్న మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయనున్నట్టు ప్రకటించింది. మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు (ఎంహెచ్ఎస్ఆర్బీ) ద్వారా పోస్టులను భర్తీ చేస్తారు. ఈ మేరకు నోటిఫికేషన్‌కు సంబంధించిన వివరాలను ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు ట్విటర్‌లో పంచుకున్నారు. వైద్య ఆరోగ్య శాఖలో కొలువుల జాతర కొనసాగుతుందని రాసుకొచ్చారు. అర్హులందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు.





# తిక్క కుదిర్చిండు..

## పట్టించుకోలేదని బల్దియా ఆఫీసుకే పాము తెచ్చిండు...?

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 26:** హైదరాబాద్‌లో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు పడుస్తున్న అవస్థలు అన్నీ ఇన్నీ కావు. లోతట్టు ప్రాంతాల ప్రజల పరిస్థితి మరీ అధ్వానంగా మారింది. ఇళ్లలోకి మురుగు. వరద నీరు వస్తుండటంతో దుర్వాసన వెదజల్లుతోంది. విష సర్పాలు తిరుగుతున్నా... అధికారులు పట్టించుకోవట్లేదని విసుగెత్తిన ఓ వ్యక్తి ఏకంగా పామునే ప్రభుత్వ కార్యాలయానికి తీసుకొచ్చాడు.



ఈ ఘటన అల్వాల్‌లో జరిగింది. స్థానికంగా నివసిస్తున్న సంపత్‌కుమార్ అనే యువకుడు వర్షాలతో తాము పడుతున్న ఇబ్బందులను ఆఫీసర్లకు చెప్పాడు. సమస్య పరిష్కరించాలని ఎన్ని సార్లు విన్నవించినా ఆఫీసర్లు పట్టించుకోలేదు. ఆరు గంటలు దాటినా సమస్య పరిష్కారం కాకపోవడంతో ఓపిక నశించి.. ఓ ఇంట్లోకి వచ్చిన పామును అల్వాల్ జీహెచ్ఎంసీ వార్డు ఆఫీసుకు తీసుకెళ్లాడు. అధికారుల టేబుల్‌పై పాము విడిచిపెట్టి నిరసన తెలిపాడు. ఒక్క సారిగా జరిగిన ఈ ఘటనతో భయాందోళనకు గురైన అధికారులు బయటకి పరుగులు తీశారు. ఈ విషయం స్థానికంగా చర్చనీయాంశం అయింది.

## మంత్రి హరీశ్ సమక్షంలో....

# బీఆర్ఎస్‌లో చేరికలు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 26:** ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది, దేశానికే అదర్శంగా నిలిచిందని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. బుధవారం




సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం ఆరెకటిక సమాజం ప్రతినిధులు, కాంగ్రెస్ సహా ఇతర పార్టీల నాయకులు మంత్రి హరీశ్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి హరీశ్ రావు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వరాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి సీఎం కేసీఆర్ అత్యంత ప్రాధాన్యం ఇచ్చినట్లు చెప్పారు. సీఎం కేసీఆర్ నాయకత్వం, బీఆర్ఎస్ పార్టీ ఆవశ్యకతను గుర్తించే వివిధ పార్టీల నుంచి పార్టీలో చేరుతున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో హ్యాట్రిక్ కొట్టే బీఆర్ఎస్ వైపు నిలబడాలని పిలుపునిచ్చారు.

## ఎంపీ ధర్మపురి అరవింద్‌కు వ్యతిరేకంగా...

# బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రచ్చ రచ్చ

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 26:** నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్‌కు వ్యతిరేకంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, రాష్ట్ర కార్యాలయంలో ఉన్న సమయంలోనే నానా హంగామా చేశారు. బీజేపీ మండల అధ్యక్షుల ప్రకటనపై పదవుల్లో అన్యాయం చేశారంటూ ఎంపీ అరవింద్‌కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.



ఈ నెల 24న బీజేపీ జిల్లా శాఖ అధ్యక్షుడు బస్వపురం లక్ష్మీనరసయ్య జిల్లాలోని బోధన్, ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గాల్లోని మండలాల అధ్యక్షుల పేర్లను ప్రకటించారు. బాల్గొండ నియోజకవర్గంలోని ముప్కాల్, మెండోరా, భీంగల్ టౌన్, ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆర్మూర్‌టౌన్, మాక్లూరు, డొంకేశ్వర్, ఆలూరు మండలాల అధ్యక్షుల పేర్లను వెల్లడించారు. అదేవిధంగా బోధన్ నియోజకవర్గంలోని నవీపేట, రెంజల్, ఎడపల్లి, బోధన్‌రూరల్, సాలూరు మండలాలకు బీజేపీ అధ్యక్షుడి పేర్లను ప్రకటించారు. మండల అధ్యక్షుల ఎన్నిక ఏకపక్షంగా జరిగిందని, నిజమైన కార్యకర్తలకు అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ బీజేపీ నాయకులు, కార్యకర్తలు హైదరాబాద్ కార్యాలయానికి వచ్చి నిరసన తెలిపారు. ఒక దశలో వారిస్తున్న బీజేపీ కార్యదర్శి ప్రకాశ్‌రెడ్డిపై దాడి చేసినట్లు సమాచారం. నిజామాబాద్ జిల్లాలోని పలు మండలాలకు బీజేపీ మండల అధ్యక్షుడి పేర్ల ఖరారు, అధ్యక్షుల మార్పులో తన ప్రమేయం లేదని ఎంపీ అరవింద్ పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షుడి నిర్ణయం మేరకే మండల అధ్యక్షుల నియామకాలు జరిగాయని, సంస్థాగత నిర్ణయాలను జిల్లా అధ్యక్షుడే తీసుకుంటారని ఆయన వెల్లడించారు.

# మోదీపై అవిశ్వాసం.. ఎన్డీఏ X ఇండియా

### అవిశ్వాసానికి బీఆర్ఎస్, ఎంఐఎం మద్దతు

### తాము వ్యతిరేకమని వెల్లడించిన వైఎస్సార్సీపీ

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూలై 26:** కేంద్ర ప్రభుత్వంపై ఇండియా పార్టీల కూటమి, బీఆర్ఎస్ లోక్ సభలో అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి. నిన్నటి వరకు మణిపూర్ అంశంపై ప్రధాని ప్రకటన చేయాలని పట్టుబట్టిన విపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టడం గమనార్హం. లోక్ సభలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఉప నాయకుడు గౌరవ్ గొగొయ్ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు స్పీకర్ కు నోటీసు అందించారు. బీఆర్ఎస్ ఎంపీ నామా నాగేశ్వర రావు కూడా నోటీసు ఇచ్చారు. నామా ఇచ్చిన నోటీసుపై ఎంఐఎం అసదుద్దీన్ ఒవైసీ కూడా సంతకం చేయడం గమనార్హం. సాధారణంగా 50 మంది పార్లమెంటు సభ్యుల మద్దతు ఉంటే అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడానికి వీలుంటుంది. ప్రస్తుతం ఎన్డీఏకు లోక్ సభలో 330 మంది ఎంపీల బలం ఉంది. రాజ్యసభలో 8 సీట్లు తక్కువగా ఉండటం గమనార్హం. ఇండియా కూటమి పార్టీల బలం 140 మంది సభ్యులు. మరో 60 మంది ఏ కూటమిలోనూ లేరు. దీంతో అవిశ్వాసం వీగిపోవడం దాదాపుగా ఖాయమే! అయినా విపక్షాలు వ్యూహాత్మకంగానే అవిశ్వాసం అస్త్రాన్ని ఎంచుకున్నట్టు తెలుస్తోంది. 2018లో మోదీ ప్రభుత్వంపై అప్పటి యూపీఏ కూటమి అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టింది. అప్పుడు ఎన్డీఏకు 325, విపక్షాలకు 126 మంది ఎంపీల మద్దతు ఉండగా వీగిపోయింది.

### మెజార్టీ లేకున్నా 'అవిశ్వాసం'

ప్రస్తుతం లోక్‌సభలో ఎన్డీయేకూటమికి 331 మంది సభ్యుల మద్దతుంది. 'ఇండియా' కూటమితో కలిపి వివిధ పార్టీలకు చెందిన 141 మంది సభ్యులు అవిశ్వాసానికి మద్దతు పలుకుతున్నారు. మరో 71 మందికిపైగా ఏ కూటమిలోనూ లేరు. దీంతో అవిశ్వాస తీర్మానం వీగిపోవడం దాదాపు ఖాయమే



అయినప్పటికీ.. కేవలం మణిపూర్ అంశంలో చర్చల కోసం ప్రతిపక్షాలు ఈ వ్యూహాన్ని ఎంచుకున్నట్లు తెలుస్తోంది. కాగా.. గతంలో 2018లో మోదీ ప్రభుత్వంపై అప్పటి యూపీఏ కూటమి అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టింది. ఎన్డీయేకు 325 మంది, విపక్షాలకు 126 మంది మద్దతు ఇవ్వడంతో అది వీగిపోయింది.

## దేశవ్యాప్తంగా హెవీ రెయన్స్..

# పలు రాష్ట్రాలకు రెడ్ అలర్ట్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 26:** దేశవ్యాప్తంగా భారీ వర్షాలు దంచికొడుతున్నాయి. కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్, ఛత్తీస్ ఘడ్, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు అయితే దేశ రాజధాని ఢిల్లీ, నోయిడా తోపాటు ఈశాన్య రాష్ట్రాలు బుధవారం భారీ వర్షాలు అతలాకుతలం చేశాయి. ఢిల్లీ, నోయిడా , దేశ రాజధానిలోని ఇతర ప్రాంతాలు బుధవారం వర్షం దంచి కొట్టడంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. కాలనీల్లో



ఇప్పటికే స్కూళ్లకు సెలవులు ప్రకటించాయి. మరికొన్ని రోజులు భారీ వర్షాలు నేపథ్యంలో వాతావరణ ఆయా రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాలకు రెడ్ అలర్ట్ ప్రకటించింది. కర్ణాటకలో భారీ వర్షాల కారణంగా కొల్హాపూర్ లో పాఠశాలలు మూసివేశారు. కోస్తా కర్ణాటక, ఉత్తర కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలకు వాతావరణ శాఖ హెచ్చరికలతో సిద్ధరామయ్య ప్రభుత్వం వరద ప్రభావ ప్రాంతాల్లో పాఠశాలలు, కళాశాలలకు సెలవులు ప్రకటించింది. మరోవైపు మహారాష్ట్రకు కూడా రెడ్ అలర్ట్ జారీ చేసింది వాతావారణ శాఖ. దీంతో రాయ్?ఘఢ్, అలీబాగ్ జిల్లాల్లోని పలు ఇన్ స్టిట్యూట్, విద్యాసంస్థలు మూసివేశారు. వరద ప్రవాహం నిలిచిపోయింది. వాహనాలు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. జనజీవనం స్తంభించింది. హిండన్ నది నీటి మట్టాలు పెరగడంతో ఎకో-టెక్ ప్రాంతం వరదలకు గురై వందలాది వాహనాలు నీటిలో మునిగిపోయాయి. మరో మూడు రోజుల పాటు ఢిల్లీ , దాని పరిసర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ లో కూడా రెడ్ అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. వర్షాల కారణంగా సిమ్లా జిల్లాలోని బ్రోని నల్లా, జియోరి ప్రాంతాల్లో జాతీయ రహదారిని బ్లాక్ చేశారు అధికారులు.



## పార్లమెంట్ ఆవరణలో కేజ్రీవాల్ పార్టీ

# ఎంపీని తన్నిన కాకి... బీజేపీ సెటైర్లు

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూలై 26:** ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఎంపీ రాఘవ్ చద్దా మంగళవారం పార్లమెంటు భవనం వెలుపల ఫోన్‌లో మాట్లాడుతుండగా ఓ కాకి ఆయనను తన్నింది. హఠాత్తుగా జరిగిన ఈ పరిణామానికి ఆయన కాస్త కంగారుపడ్డారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఈ అవకాశాన్ని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) వదులుకోలేదు. ఆమ్ ఆద్మీ పార్టీని, రాఘవ్ చద్దాను విమర్శించేందుకు వారు దీనిని ఉపయోగించుకున్నారు. ఝూత్ బోలే కౌవ్వా కాటే (అబద్దాల కోరును కాకి పొడుస్తుంది) అనే పాత హిందీ సామెతతో చురకలు అంటించారు. బీజేపీ ఢిల్లీ యూనిట్ ఈ ఫొటోను ట్వీట్ చేస్తూ.. అబద్ధాలు ఆడితే కాకి పొడుస్తుందనే సామెత ఉందని, ఇప్పటి వరకు దీని గురించి మనం వింటూ వచ్చామని, కానీ ఇప్పుడు ప్రత్యక్షంగా చూస్తున్నామని వ్యంగ్యాస్త్రాలు విసిరింది. ఈ పోస్టుకు గంటల్లోనే వేలాది లైక్స్ వచ్చాయి. అలాగే వేలాది మంది రీట్వీట్ చేశారు. బీజేవైఎం జాతీయ అధ్యక్షుడు తేజీందర్ పాల్ సింగ్ భగ్గా కూడా ట్విట్టర్ వేదికగా... గౌరవనీయులైన ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీపై కాకి దాడి చేసిందనే విషయం తెలిసి నాకు చాలా బాధ వేసిందని, మీరు ఎల్లకాలం ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. ఢిల్లీ ఆర్డినెన్స్ స్థానంలో బిల్లు తేవడానికి కేంద్ర కేబినెట్ నిన్న ఆమోదం తెలిపింది. దీనిపై ఆమ్ ఆద్మీ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. కేంద్రం తీసుకు వచ్చే ఆర్డినెన్స్ బిల్లును రాజ్యసభలో అంగీకరించవద్దని ఎంపీ రాఘవ్ చద్దా ఆదివారం రాజ్యసభ చైర్మన్ కు లేఖ రాశారు. ఇదే సమయంలో ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీని కాకి పొడవడంతో బీజేపీ విమర్శనాస్త్రాలు సంధిస్తోంది.

# కేంద్ర ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం.... కిషన్ రెడ్డి స్పందన

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూలై 26:** కేంద్ర ప్రభుత్వంపై విపక్షాలు ఇచ్చిన అవిశ్వాస తీర్మానానికి లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. మరోవైపు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వంపై విపక్షాలు పెట్టిన అవిశ్వాస తీర్మానంతో ఒరిగేదేమీ లేదని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు మూడూ ఒక్కటేని చెప్పారు. ఈ మూడు పార్టీల మధ్య ఉన్న లోపాయికారీ ఒప్పందాన్ని తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఈ మూడు పార్టీలు పలుసార్లు తెలంగాణను పాలించాయని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ కారు స్టీరింగ్ ఎంఐఎం దగ్గర ఉందని కిషన్ రెడ్డి అన్నారు. కేవలం బీజేపీ మాత్రమే బీఆర్ఎస్ తో పోరాటం చేస్తుందని... బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాన్ని ఉద్ధృతం చేస్తామని చెప్పారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం మూడూ కుటుంబ పార్టీలే అని విమర్శించారు. తెలంగాణలో మార్పు రావాలంటే బీజేపీ ప్రభుత్వం రావాల్సిందేనని చెప్పారు.



## బీసీ స్టూడెంట్స్‌కు గుడ్ న్యూస్...

# ఆ విద్యాసంస్థల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్..



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 26:** బీసీ సామాజికవర్గానికి చెందిన విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ప్రతిష్టాత్మక విద్యా సంస్థల్లో చదివే బీసీ విద్యార్థులకు ప్రభుత్వమే ఫీజును చెల్లిస్తుందని తెలిపింది. రాష్ట్రంతో పాటు దేశంలోని ప్రతిష్టాత్మక విద్యా సంస్థల్లో సీట్లను సాధించిన బీసీ విద్యార్థులందరికీ ఫీజు రీయింబర్స్ మెంట్ చేయనుంది. ఈ మేరకు బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశంను మంత్రి గంగుల కమలాకర్ ఆదేశించారు. 2023-24 విద్యా సంవత్సరం నుంచే రీయింబర్స్ మెంట్ ను అమలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం నాడు దీనికి సంబంధించిన విధివిధానాలు ఖరారవుతాయని గంగుల తెలిపారు. ప్రతిష్ఠాత్మక సంస్థల్లో సీట్లు సాధించిన బీసీ విద్యార్థులందరికీ ఈ పథకం వర్తిస్తుందని చెప్పారు.

## డల్లాస్, ఇస్తాంబుల్ చేస్తామన్నారు..

# నగరాన్ని మురికికూపంగా మార్చారు..

### కేసీఆర్, కేటీఆర్‌పై రేవంత్ ఫైర్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 26:** గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో హైదరాబాద్ నగరం అతలాకుతలంగా మారిందని, వరదలతో బాధ పడుతున్న ప్రజలను ఆదుకోవడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమయిందని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మండిపడ్డారు. సీఎం కేసీఆర్, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. పుట్టినరోజు వేడుకల మోజులో ఉన్న కేటీఆర్ ప్రజల గురించి ఏ మాత్రం పట్టించుకోలేదని అన్నారు.



ప్రజలు ఇబ్బందులు పడుతుంటే వర్షాలు, వరదలపై కనీసం సమీక్షను కూడా నిర్వహించలేదని దుయ్యబట్టారు. వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించినప్పటికీ ఎలాంటి జాగ్రత్త చర్యలు తీసుకోలేదని విమర్శించారు. హైదరాబాద్ ను డల్లాస్ గా, ఓల్డ్ సిటీని ఇస్తాంబుల్ గా చేస్తానని కేసీఆర్ గొప్పలు చెప్పుకున్నారని... చివరకు తండ్రీకొడుకులు ఇద్దరూ కలిసి నగరాన్ని మురికికూపంగా మార్చారని రేవంత్ అన్నారు. తొమ్మిదేళ్ల కేసీఆర్ పాలనలో హైదరాబాద్ లో ప్రజలకు మేలు జరిగే ఒక్క పని కూడా చేపట్టలేదని విమర్శించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని... నాలాలు, వరద ప్రాంతలకు వెళ్లకూడదని రేవంత్ సూచించారు. పాడుబడ్డ ఇళ్లు, పాత భవనాల వద్దకు వెళ్లొద్దని చెప్పారు. పిల్లలను బయటకు పంపించవద్దని తల్లిదండ్రులకు సూచించారు. ప్రజలకు కాంగ్రెస్ శ్రేణులు అందుబాటులో ఉండి సహాయసహకారాలను అందించాలని పిలుపునిచ్చారు. ఈరోజు, రేపు ప్రజలకు ప్రభుత్వం సరైన సేవలను అందించాలని... లేకపోతే శుక్రవారం నాడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

## ఐదేండ్ల చిన్నారి చెప్పిన సాక్ష్యం.. నేరస్తుడికి జీవిత ఖైదు!



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 26:** కళ్ల ముందే కన్న తల్లిని చంపుతుంటే అడ్డుకోలేని వయసు ఆ చిన్నారిది. పసివాడు తనేం చేస్తాడులే అనుకన్నాడా నేరస్తుడు. చివరకు ఆ బాలుడు చెప్పిన సాక్ష్యం అతన్ని కటకటాలపాటు చేసింది. నిందితుడు మరెవరో కాదు సొంత తండ్రే. 2016లో ఐదేళ్ల కుమారుడి ఎదుటే కట్టుకున్న భార్యను అత్యంత కిరాతకంగా చంపాడు డెంటిస్ట్ ఉమేష్ బోబాలే. కొడుకు చెప్పిన సాక్ష్యం ఆధారంగానే ముంబైలోని సెషన్స్ కోర్టు సోమవారం తండ్రి ఉమేష్‌కు జీవితఖైదు విధించింది. 2016 డిసెంబర్ 11న దాదర్ ప్రాంతంలో ఈ హత్య జరిగింది. ఐదేళ్ల కుమారుడు కళ్లెదుటే భార్య తనూజను వంట గదిలో కత్తితో కిరాతకంగా గొంతుకోసి చంపాడు ఉమేష్. మృతురాలి శరీరంపై 34 కత్తిగాట్లు ఉన్నట్లు పోస్టుమార్టం రిపోర్టు వెల్లడించింది. ఈ హత్య జరగడానికి కొన్ని నెలల ముందు ఈ దంపతులు విడాకుల కోసం దరఖాస్తు చేసుకోవడం కొసమెరుపు. విడాకులు ఖరారైతే భార్యకు భరణం చెల్లించాల్సి వస్తుందని, అందుకే హత్యకుపాల్పడినట్లు రుజువైంది. ఉమేష్, తనూజకు 2009లో వివాహం జరిగింది. పెళ్లైన 6 నెలలకే దంపతుల మధ్య గొడవలు మొదలయ్యాయని మృతురాలి సోదరి చెప్పింది. తనూజ గర్భం దాల్చిన సమయంలోనూ ఆమెకు అక్రమసంబంధాలు అంటగట్టి వేధించేవాడని, బిడ్డకు డీఎన్ఏ టెస్టు కూడా చేయించాడని సాక్షులు తెలిపారు. 10 మంది సాక్షుల ఆధారాలు, కొడుకు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా నిందితుడు ఉమేష్ జీవితకాల ఖైదు విధిస్తూ కోర్టు తాజాగా తీర్పు వెలువరించింది.



## కొండ మీదకు ఎత్తుకెళ్లి అన్నీ చేశారు: గ్యాంగ్ రేప్‌కు గురైన మణిపూర్ మహిళ

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 26:** జాతుల మధ్య వైరంతో మణిపూర్ అల్లాడుతున్న సంగతి తెలిసిందే. ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి, ఆ తర్వాత వారిపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన ఘటన దేశ వ్యాప్తంగా కలకలం రేపింది. ఈ అంశంపై పార్లమెంటు ఉభయసభలు సైతం అట్టుడుకుతున్నాయి. మరోవైపు 19 ఏళ్ల ఓ గిరిజన మహిళ అత్యంత దారుణంగా సామూహిక అత్యాచారానికి గురయింది. ఆనాడు (మే 15న) తాను అనుభవించిన నరకయాతనను ఆమె ఓ జాతీయ మీడియాతో పంచుకుంది. అప్పటికే మణిపూర్ లో పరిస్థితి చాలా దారుణంగా ఉంది. హింస పెద్ద స్థాయిలో ప్రజ్వరిల్లుతోంది. దీంతో, ఎంతో మంది తమ ప్రాంతాల నుంచి వెళ్లిపోవడానికి ప్రయత్నిస్తున్నారు. 19 ఏళ్ల బాధితురాలు కూడా తాను ఉంటున్న ప్రాంతం నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నించింది. ఈ క్రమంలోనే ఆమె ఏటీఎంకు వెళ్లింది. అక్కడ ఆమెను కొందరు కిడ్నాప్ చేశారు. ఆ తర్వాత ఏం జరిగిందో ఆమె చెప్పిన వివరాల ప్రకారం..."తెల్ల రంగు బొలెరో వాహనంలో నన్ను నలుగురు తీసుకెళ్లారు. ఒక కొండ ప్రాంతానికి తీసుకెళ్లారు. డ్రైవర్ మినహా మిగిలిన ముగ్గురు నాపై సామూహిక అత్యాచారం చేశారు. గన్ బట్ తో నన్ను కొట్టారు. నీళ్లు, ఆహారం కూడా ఇవ్వలేదు. ఆ తర్వాత నన్ను ఆ లోయ ప్రాంతంలో ఉన్న ఒక తిరుగుబాటుదారుల గ్రూపుకు అప్పగించారు. ఆ రాత్రి మొత్తం వాళ్లు నన్ను ఏమేం చేయాలో అన్నీ చేశారు. ఆ రాత్రి నరకం అనుభవించాను. తెల్లవారిన తర్వాత వాష్ రూమ్ కు వెళ్లాలని, నాకు కట్టిన కట్లను విప్పాలని వాళ్లని అడిగాను. వాళ్లలో ఉన్న ఒక మంచి వ్యక్తి నా కట్లను విప్పాడు. ఆ తర్వాత ఒకసారి చుట్టూ చూశాను. ధైర్యం తెచ్చుకుని, కొండ మీద నుంచి తప్పించుకోవాలనే నిర్ణయానికి వచ్చా. కొండ మీద నుంచి కిందకు పరుగెత్తుకుంటూ వచ్చాను. ఒక ఆటో డ్రైవర్ నాకు సహాయం చేశాడు. ఆటోలోని



కాయగూరల కింద నన్ను దాచి, అక్కడి నుంచి తీసుకొచ్చాడు. చివరకు కాంగ్ పోక్పికి చేరుకున్నా" అని ఆమె తెలిపింది. ఆ తర్వాత ఆమె పొరుగు రాష్ట్రమైన నాగాలాండ్ రాజధాని కోహిమా ఆసుపత్రిలో చికిత్స పొందింది. జులై 21న ఆమె కాంగ్ పోక్పి పోలీస్ స్టేషన్ లో తనపై జరిగిన అఘాయిత్యంపై ఫిర్యాదు చేసింది. ఆమె స్టేట్మెంట్ ను రికార్డ్ చేసిన పోలీసులు, దర్యాప్తును ప్రారంభించారు. చుట్టుపక్కల ప్రాంతాల్లో సీసీటీవీ ఫుటేజీని చెక్ చేస్తున్నారు. కిడ్నాప్, అత్యాచారాలకు సంబంధించి ఇంకా ఎవరినీ అరెస్ట్ చేయలేదని పోలీసులు తెలిపారు.

నిందితులకు సంబంధించి తమకు ఇంకా ఎలాంటి ఆధారాలు లభించలేదని చెప్పారు. మరోవైపు ఆమెకు జరిగిన దారుణంపై అందరూ తీవ్ర ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

## పాత ఇంటిని కూల్చివేత.. దొరికిన బంగారు నిధి.. పోలీసులెత్తుకెళ్లారంటూ కంప్లైంట్.. .

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్‌డెస్క్, జూలై 26:** గతంలో బ్యాంకుల్లో కాకుండా ప్రజలు తమ విలువైన బంగారం, వెండి ఆభరణాలు, ఆస్తులు, సామాగ్రిని వారి ఇంట్లోనే దాచుకునేవారు.. శిథిలావస్థలో ఉన్న వారి ఇళ్లను కూల్చివేస్తుండగా అప్పుడప్పుడు ఇలాంటి గుప్త ఆస్తులు దొరుకుతుంటాయి.. అలాంటి ఘటనే నవ్‌సారి జిల్లా బెలిమోరా పట్టణంలో చోటుచేసుకుంది. 150 ఏళ్ల నాటి 240 బంగారు నాణేలు.. స్థానిక మసీదు సమీపంలోని ఓ ముస్లిం కుటుంబానికి చెందిన షబీర్‌భాయ్ బలివాలా ఇంట్లో దొరికింది. శతాబ్ద కాలం నాటి శిథిలావస్థలో ఉన్న వారి ఇంటిని కూల్చివేస్తుండగా బంగారు నాణేలు బయటపడ్డాయట. అయితే, ఆ నాణేలను నిరుపేద కూలీలు మధ్యప్రదేశ్‌కు తీసుకెళ్లారని, చివరికి నలుగురు పోలీసు అధికారులు ఆ బంగారు నాణేలను దొంగిలించారనే వార్తలు, ఆరోపణలు వైరల్



అవుతున్నాయి. అయితే, పురాతన ఇంటిలో దొరికిన బంగారు నాణేలు ఒక్కొక్కటి రూ.3-4 లక్షల విలువైనవిగా చెబుతున్నారు. నాణేలు తీసుకున్న పోలీసులు కనిపించకుండా పారిపోయారనే వార్తలు కూడా వచ్చాయి. కాగా, ఈ విషయాన్ని పరిశీలించేందుకు మధ్యప్రదేశ్ పోలీసులు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేశారు. మధ్యప్రదేశ్‌లోని అలీరాజ్‌పూర్ జిల్లాకు చెందిన ముస్లిం కుటుంబం.. గుజరాత్‌లోని నవ్‌సారి జిల్లాలో పాత ఇంటిని ధ్వంసం చేస్తున్నప్పుడు బంగారు నాణేలు బయటపడ్డాయి. వాటిని చూసిన వెంటనే ఆ కుటుంబ సభ్యులు.. పోలీసులకు సమాచారం ఇచ్చారు. శిథిలాల్లో బయటపడిన నాణేల్లో ఒకదాన్ని వారు పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి చూపించారట.

ఇది 1922లో బ్రిటిష్ మింట్‌చే ఉత్పత్తి చేయబడిన పరిమిత-ఎడిషన్ నాణేం వలె వర్గీకరించబడింది. దీని బరువు 7.08 గ్రాములు, కింగ్ జార్జ్ VI చిత్రపటం కూడా నాణేంపై ఉంది. నాణెం 90% బంగారంతో తయారు చేయబడింది.

## వారి వల్లే ఇదంతా.. శ్రమజీవులను ఘనంగా సత్కరించిన ప్రధాని మోదీ..

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూలై 26:** భారత్‌లో జీ20 సమ్మిట్ సెప్టెంబరులో జరగనుంది. ఈ కీలక శిఖరాగ్ర సమావేశం కోసం కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సర్వం సిద్ధం చేస్తోంది. అయితే, ఈ సమావేశాలకు ఢిల్లీలోని రీ డెవలప్డ్ ఇండియా ట్రేడ్ ప్రమోషన్ ఆర్గనైజేషన్ కాంప్లెక్స్ వేదిక కానుంది. కాంప్లెక్స్ (ప్రగతి మైదాన్ కాంప్లెక్స్) ను దాదాపు 123 ఎకరాల విస్తీర్ణంలో .. అత్యంత సుందరంగా పునఃర్మించారు. ప్రపంచంలోనే అతి పెద్ద కాంప్లెక్స్ లలో ఐటీపీఓ కాంప్లెక్స్ (మీటింగ్‌లు, ప్రోత్సాహకాలు, సమావేశాలు, ప్రదర్శనలు) ఒకటిగా నిలవనుంది. రూ.2700 కోట్ల వ్యయంతో భారతదేశ సంస్కృతి, కళలను చాటిచెప్పేలా కన్వెన్షన్ సెంటర్‌ను అత్యాధునికంగా సకల సౌకర్యాలతో పునర్‌నిర్మించారు. కాగా.. కాంప్లెక్స్ ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పూజాకార్యక్రమాల్లో పాల్గొని ప్రధాని మోడీ పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ అతిపెద్ద ఐటీపీఓ కాంప్లెక్స్ పునర్‌నిర్మాణంలో భాగస్వామ్యమైన శ్రమజీవులను ఘనంగా



సత్కరించారు. కార్మికుల కష్టాన్ని గుర్తించడంతోపాటు.. వారికి ప్రాధాన్యత ఇచ్చేలా ప్రధాని మోడీ ఎంఐసీఈ పనుల్లో పాల్గొన్న వారందరినీ శాలువాలతో సత్కరించారు. అంతకుముందు కూడా ప్రధాని మోడీ.. నూతన పార్లమెంట్ నిర్మాణంలో భాగస్వామ్యమైన కార్మికులను సత్కరించిన విషయం తెలిసిందే.

## వడగళ్ల వానతో విమానానికి రంధ్రం.. అత్యవసర ల్యాండింగ్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 26:** ఇటలీలోని మిలాన్ నుంచి అమెరికాలోని న్యూయార్క్ జేఎఫ్ కే ఎయిర్ పోర్టుకు బయల్దేరిన విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే రోమ్ లో అత్యవసరంగా ల్యాండ్ అయ్యింది. న్యూయార్క్ పోస్ట్ నివేదిక ప్రకారం..డెల్టా ఎయిర్ లైన్స్ కు చెందిన 185 నంబర్ విమానం 215 మంది ప్రయాణికులతో మిలాన్ నుంచి బయల్దేరింది. అయితే విమానం గాల్లోకి ఎగిరిన సమయంలో




అనుకూలంగానే ఉన్న వాతావరణం.. ఆ తర్వాత ఒక్కసారిగా ప్రతికూలంగా మారిపోయింది. విమానం గాల్లోకి ఎగిరిన 15 నిమిషాల్లోనే వడగళ్లు, పిడుగులతో కూడిన భారీ వర్షం కురవడం మొదలు పెట్టింది. ఆ వడగళ్లు విమానం ముక్కు, రెక్కలు పై పడ్డాయి. దీంతో అవి పూర్తిగా ధ్వంసమయ్యాయి. విమానం ముక్కుకు ఏకంగా పెద్దపాటి రంధ్రం పడింది. అప్రమత్తమైన పైలట్లు విమానాన్ని రోమ్ కు మళ్లించి అత్యవసరంగా ల్యాండ్ చేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

## చికాగో రోడ్లపై ఆకలితో హైదరాబాద్ యువతి.. జైశంకర్‌కు తల్లి లేఖ

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 26:** తన కూతురు అమెరికాలో ఆకలితో అలమటిస్తోందని, ఆమెను భారత్ తీసుకురావాలని హైదరాబాద్ లోని మౌలాలికి చెందిన సయ్యదా పహాజ్ ఫాతిమా కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ కు లేఖ రాశారు. అమెరికాలో మాస్టర్స్ చేయడానికి మౌలాలికి చెందిన సయ్యదా లులు మిన్హాజ్ జైదీ 2021 ఆగస్టులో చికాగో వెళ్లారు. తల్లి ఫాతిమా తరుచూ కూతురుతో ఫోన్లో మాట్లాడుతున్నారు. కానీ గత రెండు నెలలుగా కూతురు నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో ఆందోళన చెందారు. హైదరాబాద్ నుండి అమెరికా వెళ్లిన కొంతమంది... మిన్హాజ్ జైదీ ఆకలితో అలమటిస్తున్నట్లు గుర్తించారు. ఇదే విషయాన్ని ఆమె తల్లికి తెలియజేశారు. ఆమె వస్తువులు ఎవరో దొంగిలించారని, దీంతో చికాగో రోడ్లపై ఆకలితో అలమటిస్తోందని తెలిపారు. ఆమె మానసిక ఒత్తిడికి కూడా లోనవుతున్నట్లు వెల్లడించారు. విషయం తెలిసిన తల్లి ఫాతిమా తన కూతురును భారత్ తీసుకు రావాలని కేంద్రమంత్రికి లేఖ రాశారు. తన



కూతురు సయ్యదా అమెరికాకు మాస్టర్స్ చేయడానికి వెళ్లిందని, రెండు నెలలుగా ఆమె తనకు ఫోన్ చేయడం లేదని, హైదరాబాద్ నుండి వెళ్లిన కొంతమంది చికాగోలో తన కూతురును గుర్తించారని, ఆమె వస్తువులు చోరీకి గురయ్యాయని, ఆకలితో అలమటిస్తోందని చెప్పారని లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. తన కూతురును వెంటనే భారత్ తీసుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

## హైదరాబాద్‌లో నాలుగు రాష్ట్రాల డీజీపీల సమావేశం..

### కీలకమైన అంశంపై. చర్చ...

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 26:**
హైదరాబాదులో నాలుగు రాష్ట్రాల డీజీపీల సమావేశం జరిగింది.. తెలంగాణ డిజిపి అంజనీ కుమార్ అధ్యక్షతన మహారాష్ట్ర, చతిస్గడ్ ,ఆంధ్రప్రదేశ్ ,రాష్ట్రాల డీజీపీల సమావేశం జరిగింది. సౌత్ డిజిపిల సమావేశం పేరిట జరిగిన ఈ సమావేశంలో మావోయిస్టుల వ్యవహారం పైన అత్యంత కీలక చర్చ జరిగింది॰ಾ%తెలంగాణలో మావోయిస్టుల అలజడి పూర్తిగా గా తుడిచి పెట్టక పోయిందని ఒకవైపు తెలంగాణ ప్రభుత్వం చెబుతున్నప్పటికీ నిత్యం బార్డర్ జిల్లాల్లో ఇంకా పోలీసుల బూట్ల చప్పుళ్ళు కూంబింగ్ రూపంలో



ఇంకా వినిపిస్తుంటాయి. తెలంగాణ బార్డర్ జిల్లాల్లో ఇతర రాష్ట్రాల పోలీసుల సహకారాన్ని కోరుతూ గతంలో అనేక సమావేశాలు జరిగాయి కానీ ఈసారి హైదరాబాద్ కేంద్రంగా తెలంగాణ డిజిపి కార్యాలయంలో నాలుగు రాష్ట్రాల డీజీపీల సమావేశం జరిగింది. దీంట్లో లెఫ్ట్ వింగ్ ఎక్స్ట్రీమిజం మీద పైన అత్యంత కీలకమైన చర్చ జరిగింది ॰ಾ%మావోయిస్టుల ప్రభావాన్ని ఏ రకంగా ఎదుర్కోవాలి ట్రైనింగ్ తో పాటుగా కలిసి ఏ రకంగా పనిచేయాలన్న అంశాల పైన పూర్తి స్థాయిలో చర్చ జరిగింది ॰ಾ% కోఆర్డినేషన్ ట్రైనింగ్ తో పాటు మావోయిస్టులకు సంబంధించిన సమాచారాన్ని ఏ రకంగా షేర్ చేసుకోవాలన్న చర్చ కూడా జరిగింది ..

గతంలో మావోయిస్టు ప్రభావిత అనేక రాష్ట్రాల్లో ఇలాంటి మీటింగ్లు జరిగాయి .హైదరాబాద్ కేంద్రంగా జరిగిన ఈ నాలుగు రాష్ట్రాల డీజీపీల సమావేశంలో సిఆర్పిఎఫ్ ఉన్నతాధికారుల సైతం పాల్గొన్నారు.

మహారాష్ట్ర చత్తీస్గడ్ ఆంధ్రప్రదేశ్ బోర్డర్లో ఇంకా తెలంగాణ సరిహద్దు జిల్లాల్లో ఉన్న మావోయిస్టుల ప్రభావాలను పూర్తిస్థాయిలో ఎదుర్కోవాలన్న చర్చ మాత్రం జరిగింది.

## సోషల్ మీడియాలో రీల్స్ చేస్తోందని చెల్లిని చంపిన అన్న.. రోకలిబండతో కొట్టి మరీ..

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 26:** అన్నాచెల్లెల అనుబంధం గురించి మనం ఎంత మాట్లాడుకున్నా తక్కువే.. ఎందుకంటే.. అన్నంటే చెల్లికి ప్రాణం.. చెల్లెంటే అన్నకు ప్రాణం అనేలా.. ఆప్యాయత.. ప్రేమ, బాధ్యతతో ఇలా కలాకాలం అదే అను బంధంతో ఉంటారు.. అయితే.. ఓ అన్న తాజాగా దారుణానికి పాల్పడ్డాడు.. చెల్లి సోషల్ మీడియాలో రీల్స్ చేస్తుందని ఆగ్రహంతో రగిలిపోయాడు.. ఇంట్లో ఉన్న రోకలి బండతో ఆమెను కొట్టి చంపాడు. ఈ దారుణ ఘటన తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం రాజీవ్ నగర్ లో చోటుచేసుకుంది. సోషల్ మీడియాలో రీల్స్ పెడుతుందని అన్న సొంత చెల్లిని రోకలి బండతో కొట్టి చంపినట్లు పోలీసులు తెలిపారు. ఇల్లందు మండలం రాజీవ్ నగర్‌కు చెందిన అజ్మీర సింధు.. మహబూబాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తోంది. అయితే, ఆమె ఎప్పుడూ



సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటుంది. ఈక్రమంలో సోషల్ మీడియాలో రీల్స్ చేస్తూ వీడియోలు పోస్ట్ చేస్తోంది. అయితే, ఇది అన్న హరిలాల్ ఇష్టం లేదు.. అతను చాలాసార్లు ఇదే విషయంపై పలు మార్లు హెచ్చరించాడు. ఈ క్రమంలో ఇన్ స్టాగ్రామ్ లో రీల్స్ పై హరిలాల్.. చెల్లి సింధుతో గొడవ పెట్టుకున్నాడు. ఎంత వద్దని చెప్పిన వినట్లేదన్న కోపంతో హరిలాల్ రోకలి బండతో సింధు తలపై కొట్టాడు. దీంతో ఆమె మరణించింది. కాగా, ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. క్షణికావేశంలో అన్న చేసిన పనికి ఓ చెల్లి ప్రాణం బలైంది.

## ఇండియా వర్సెస్ పాకిస్థాన్.. వరల్డ్‌కప్ మ్యాచ్ డేట్ ఛేంజయ్యే ఛాన్స్..?

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 26:** అహ్మదాబాద్: ఐసీసీ వన్డే వరల్డ్‌కప్‌లో భాగంగా ఇండియా, పాకిస్థాన్ మధ్య అహ్మదాబాద్




వేదికగా అక్టోబర్ 15వ తేదీన మ్యాచ్ జరగాల్సి ఉన్న విషయం తెలిసిందే. అయితే ఆ మ్యాచ్ నిర్వహించే తేదీని భద్రతా కారణాల దృష్ట్యా మార్చే అవకాశం ఉంది. ఆ రోజునే నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి, అయితే గుజ రాత్‌లో ఆ ఉత్సవాలను గ్రాండ్‌గా నిర్వహిస్తారు. దీంతో ఆ రోజు మ్యాచ్ నిర్వహణకు సెక్యూర్టీ కారణాలు తలెత్తే అవకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మ్యాచ్ తేదీని మార్చే ఛాన్సు ఉన్నట్లు తెలుస్తోంది. ఒకవేళ తేదీని మార్చితే మాత్రం చాలా వరకు లాజిస్టిక్ సమస్యలు ఎదురుకానున్నాయి. ఇప్పటికే చాలా మంది అభిమానులు ఆ మ్యాచ్‌కు టికెట్లను బుక్ చేసుకున్నారు. ఇక స్థానిక హొటళ్లు కూడా దాదాపు బుకింగ్ అయిపోయాయి. అయితే మ్యాచ్ నిర్వహణ తేదీని మార్చడం అంటే చాలా కష్టమే అని, కానీ సెక్యూర్టీని దృష్టిలో పెట్టుకుంటే మాత్రం ఈ నిర్ణయం అమలు చేయక తప్పదని అధికారులు అంటున్నారు. నరేంద్ర మోదీ స్టేడియంలో మొత్తం ప్రేక్షకుల సామర్థ్యం లక్ష ఉంటుంది. ఆ వేదికగా వరల్డ్‌కప్‌లో దాదాపు నాలుగు మ్యాచ్‌లు జరగనున్నాయి. అహ్మదాబాద్‌లో అక్టోబర్ కోసం హొటళ్లుఇప్పటికే ఫుల్ అయిపోయాయి. గర్భా సీజన్‌తో పాటు క్రికెట్ మ్యాచ్‌లు ఉన్న కారణంగా ఆ నగరం కిక్కిరిసిపోనున్నది. తాజా సమాచారం ప్రకారం ఆ మ్యాచ్‌ను ఒక రోజు ముందే, అంటే అక్టోబర్ 14వ తేదీన నిర్వహించే అవకాశాలు ఉన్నాయి.

## రక్షణ సిబ్బందిని పదిసార్లు కరిచిన బైడెన్ పెంపుడు కుక్క..?

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 26:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పెంపుడు కుక్క 'కమాండర్' అధ్యక్షుడి రక్షణ సిబ్బందిపై విరుచుకుపడుతోంది. మూడు నెలల్లో ఏకంగా పది సార్లు సీక్రెట్ సర్వీస్ అధికారులను కరిచింది. ఈ విషయాన్ని శ్వేత సౌధం కూడా అంగీకరించింది. బైడెన్ కు చెందిన కమాండర్ 2022 అక్టోబరు నుంచి 2023 జనవరి మధ్య కనీసం పది సార్లు సీక్రెట్ సర్వీస్ అధికారులను కరిచింది. కమాండర్ దాడిలో గాయపడిన ఒకరిని ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స కూడా అందించినట్లు అంతర్జాతీయ మీడియా వెల్లడించింది. ఈ కమాండర్ శునకం..



జర్మన్ షెపర్డ్ జాతికి చెందినదిగా తెలిపింది. ఈ శునకాన్ని బైడెన్ కు ఆయన సోదరుడు జేమ్స్ కానుగా ఇచ్చారట. అయితే, అంతకుముందు మేజర్ అనే శునకం కూడా బైడెన్ వద్ద ఉండేదని.. అది కూడా కమాండర్ లానే కొంత మంది సీక్రెట్ సర్వీస్ అధికారుల్ని కరుస్తుండటంతో దాన్ని అధ్యక్షుడు తన మిత్రుల వద్దకు పంపించేసినట్లు వెల్లడించింది.

Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/




## నక్షత్రం భువిపైకి వచ్చినట్టు..
# ట్రెండీగా ఆకట్టుకుంటున్న కళ్యాణి..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 26:** తెలుగులో అక్కినేని అఖిల్ హీరోగా వచ్చిన హలో చిత్రంతో వెండితెరకు పరిచయం అయింది కళ్యాణి ప్రియదర్శన్. తొలి చిత్రంతోనే తెలుగు ప్రేక్షకుల మనసు దోచేసింది ఈ ముద్దుగుమ్మ. తర్వాత సాయి ధర్మతేజ్ సరసన చిత్రలహరి మూవీతో మెప్పించింది. ఈ చిత్రనికి మంచి రెస్పాన్స్ వచ్చింది. తర్వాత శర్వానంద్ రణరంగం చిత్రంలో కథానాయకిగా నటించింది. ప్రస్తుతం మళయాళం, తమిళ్ చిత్రాలతో బిజీగా ఉంది.



# చీరలో వావ్ అనిపిస్తున్న ....శ్రీనిధి..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 26:** కేజీఎఫ్ సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయింది శ్రీనిధి శెట్టి. కేజీఎఫ్ చిత్రాలతో ఈ ముద్దుగుమ్మ భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. సోషల్ మీడియాలో ఎప్పుడు చాల యాక్టీవ్ గా ఉంటుంది. తాజాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫొటోస్ ఓ రేంజ్ లో ఎట్రాక్ట్ చేస్తున్నాయి. ఈ ఫొటోస్ అభిమానులు తెగ వైరల్ చేస్తున్నారు.



## చూసి ముర్వాలె.....



# చూపులతో మత్తెక్కిస్తున్న రుహానీ శర్మ.. హాట్ స్టిల్స్ తో హీట్ ?

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 26:** చి.ల.సౌ. సినిమాతో తెలుగు తెరకు పరిచయం అయింది రుహాని శర్మ.. మొదటి సినిమాతోనే తన అందం మరియు అభినయం తో అందరిని ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ.. 'హిట్', 'మీట్ - క్యూట్' ఇలా కొన్ని సినిమాలు చేసింది రుహాని.. తమిళ, మలయాళ, హిందీ సినిమాల్లో కూడా అవకాశాలు లభించాయి.

# ఈమెను పోలిన అందం లేదేమో..

### ట్రెండీ లుక్స్‌లో ఫిదా చేస్తున్న హెబ్బా..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 26:** కుమారి 21ఎఫ్ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన హెబ్బా పటేల్.. తన అందాల వేడితో వెండితెరను హీటెక్కించింది. మొదటి చిత్రంతోనే కుర్రాళ్లకు సెగలు పుట్టించింది ఈ భామ. ఆ తర్వాత అందివచ్చిన ప్రతి అవకాశంతో యూత్‌ని అట్రాక్ట్ చేస్తూ సొగసుల గాలం వేసింది ఈ వయ్యారి. దీంతో ఈ అమ్మడికి భారీ ఫాలోయింగ్ ఏర్పడింది. ఆ తర్వాత హెబ్బాకు వరస ఆఫర్లు వచ్చినప్పటికీ పెద్దగా హిట్ పడింది మాత్రం లేదు.



# 'బ్రో' మూవీలో 'కిల్లీ కిల్లీ' సాంగ్ కొత్త వెర్షన్..

### మామ, అల్లుళ్లతో ఊర మాస్ స్టెప్పులేసిన థమన్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 26:** పవర్ స్టార్ పవన్ కల్యాణ్, సుప్రీం హీరో సాయి ధరమ్ తేజ్ నటించిన బ్రో సినిమా విడుదలకు మరికొన్ని గంటలే మిగిలి ఉంది. అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ మెగా మల్టీ స్టారర్ శుక్రవారం (జులై 28) న గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ప్రస్తుతం ప్రమోషన్ కార్యక్రమాలు ఫుల్ స్పీడ్‌లో జరుగుతున్నాయి. మంగళవారం (జులై 25) ప్రీ రిలీజ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. అయితే ఈ ఈవెంట్‌కు ముందే పవన్ ఫ్యాన్స్‌కు మరో సర్‌ప్రైజ్ ఇచ్చింది బ్రో యూనిట్. పవర్ స్టార్ నటించిన గుడుంబా శంకర్‌లోని సూపర్




హిట్ సాంగ్ కిల్లీ కిల్లీ న్యూ వెర్షన్‌ను విడుదల చేశారు. ఇందులో పవన్, సాయి ధరమ్ తేజ్ ఊర మాస్ లుక్ లో స్టెప్పులేయడం మనం చూడవచ్చు. అలాగే మ్యూజిక్ డైరెక్టర్ కూడా మామ, అల్లుళ్లతో కలిసి డ్యాన్స్ చేయడం అందరినీ ఆకట్టుకుంటోంది. ఇక పాటకు ముందే యాడ్ చేసిన నబో నబో నబరి గాజులు సాంగ్ లిరిక్స్ ఫ్యాన్స్‌ను ఉర్రూతలూగిస్తున్నాయి. బ్రో సినిమా ఆఖరులో కిల్లీ కిల్లీ కొత్త వెర్షన్ రానున్నట్లు తెలుస్తోంది. సుమారు 42 సెకన్ల ఉన్న ఈ వీడియో మెగాభిమానులను బాగా ఆకట్టుకుంటోంది. కోలీవుడ్ డైరెక్టర్ సముద్రఖని బ్రో మూవీని తెరకెక్కించారు. వినోదయ సిత్తం తెలుగు రీమేక్‌గా దీనిని రూపొందించారు. కేతిక శర్మ, ప్రియాంకా వారియర్ హీరోయిన్లుగా నటించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై విశ్వప్రసాద్ ఈ మూవీని నిర్మించారు.

# ఆ స్టార్ హీరో డైరెక్షన్‌లో ప్రభాస్..

### సలార్‌ని మించిపోయేలా భారీ ప్రాజెక్ట్..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 26:** పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సలార్, ప్రాజెక్ట్ కె చిత్రాలతో బాక్సాఫీస్ వద్ద విధ్వంసం సృష్టించేందుకు రెడీ అవుతున్నాడు. ఇప్పటికే రాధేశ్యామ్, ఆదిపురుష్ సినిమాలతో అడియన్స్ ముందుకు వచ్చినప్పటికీ ప్రేక్షకులను అంతగా ఆకట్టుకోలేకపోయాయి. దీంతో ఇప్పుడు యంగ్ రెబల్ స్టార్ ఫ్యాన్స్ ఆశలన్నీ ఈ రెండు సినిమాలపైనే ఉన్నాయి. ఇప్పటికే టీజర్?తో సలార్ సినిమా ఏ రెంజ్‌లో ఉంటుందో చెప్పేశాడు డైరెక్టర్ ప్రశాంత్ నీల్. ఇక ప్రాజెక్ట్ కె గ్లింప్స్‌తో మరో ప్రపంచాన్ని చూపించేందుకు సిద్ధమవుతున్నట్లు చెప్పకనే చెప్పారు డైరెక్టర్ నాగ్ అశ్విన్. మొత్తానికి ఈ చిత్రాలతో మాస్ యాక్షన్ సినీ ప్రియులను మెప్పించనున్నారు ప్రభాస్. ఓవైపు ఈ చిత్రాల షూటింగ్స్ లలో పాల్గొంటూనే.. మరోవైపు డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. ఇవే కాకుండా మరిన్ని



ప్రాజెక్ట్స్ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారట డార్లింగ్. ఇప్పటికే దర్శకుడు హనురాఘవపూడి దర్శకత్వంలో ఓ లవ్ స్టోరీ చేసేందుకు డార్లింగ్ ఓకే అన్నారని టాక్. ఇక ఇప్పుడు మరో సినిమాకు ఓకే చెప్పారట.తాజా సమాచారం ప్రకారం ప్రభాస్ కొత్త సినిమాను మలయాళీ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వం వహించనున్నారట. ఇప్పటికే డార్లింగ్ కోసం పృథ్వీ ఓ యాక్షన్ స్టోరీని రెడీ చేశాడని.. ఆ స్టోరీని ప్రభాస్ కు చెప్పగా.. డార్లింగ్ సైతం ఓకే చేశారని తెలుస్తోంది. త్వరలోనే ఈ ప్రాజెక్ట్ గురించి అధికారిక ప్రకటన రానుందని.. అలాగే నటీనటులను సైతం ఫైనల్ చేసే అవకాశం ఉందని సమాచారం.

ఇప్పటికే వరుస యాక్షన్ సినిమాలతో వస్తోన్న ప్రభాస్.. సలార్ మూవీ తర్వాత డైరెక్టర్ హనురాఘవపూడి దర్శకత్వంలో ఓ లవ్ స్టోరీ కంప్లీట్ చేసి.. ఆ తర్వాత పృథ్వీరాజ్ దర్శకత్వంలో వర్క్ చేయనున్నాడని తెలుస్తోంది.


# 'బ్రో'.. బీభత్సం..

### అడ్వాన్స్ బుకింగ్స్‌లో అదరగొడుతున్న పవర్ స్టార్ మూవీ..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 26:** ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద బ్రో సందడి మొదలైంది. మరో రెండు రోజుల్లో ఈ సినిమా విడుదల కాబోతుండడంతో మెగా ఫ్యాన్స్ ఇప్పుడు థియేటర్ల వద్ద రచ్చ చేస్తున్నారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, సుప్రీమ్ హీరో సాయి ధరమ్ తేజ్ కాంబోలో డైరెక్టర్ సముద్రఖని తెరకెక్కించిన ఈ సోషియో ఫాంటసీ సినిమా కోసం మెగా ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పై నిర్మించగా.. ఇందులో ప్రియా ప్రకాష్ వారియర్, కేతిక శర్మ కథానాయికలుగా నటిస్తున్నారు. ఇప్పటికే అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈ మూవీ జూలై 28న రిలీజ్ కానుంది. ఇక మంగళవారం ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ సైతం నిర్వహించారు. ఇక మరోవైపు బ్రో అడ్వాన్స్ బుకింగ్స్ స్టార్ట్ అయ్యాయి.పవన్ కళ్యాణ్ సినిమా కావడంతో ముందుగానే టికెట్స్ బుకింగ్స్ ఓపెన్ చేశారు మేకర్స్. ఇంకెముందు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మెగా ఫ్యాన్స్.. టికెట్స్ ఓపెన్ చేయగానే గంటలో బుక్ మై షో యాప్‌లో పదివేల టికెట్స్ అమ్ము



డయ్యాయి. ఓపెన్ చేసిన గంటలోనే ఏకంగా పదివేలకు పైగా టికెట్స్ సేల్ కావడంతో నిర్మాణ సంస్థతోపాటు అభిమానులు కూడా సంతోషిస్తున్నారు.



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 26:**
అలియా భట్.. పరిచయం అవసరం లేని పేరు.. క్యూట్ క్యూట్‌గా , సొట్టబుగ్గల స్మైల్ తో క్రేజీ హీరోయిన్‌గా మంచి ఫార్మ్‌లో ఉంది అలియా. రీల్ లైఫ్ లోనే కాదు రియల్ లైఫ్‌లోనూ తన అందంతో ఎట్రాక్ట్ చేస్తుంది ఈ వయ్యారి. ఇక ఆర్ఆర్ఆర్ మూవీతో తెలుగులో అడుగుపెట్టిన అలియా.

# కూల్ వెదర్‌ల గరం చేస్తున్న.. బాలీవుడ్ భామ ఆలియా భట్ లేటెస్ట్ పిక్స్

## రోజా ఇంట్లో రమ్యకృష్ణ..
# చీర పెట్టి పంపిన రోజా.. ఎమోషనల్ పోస్ట్..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 26:** ఒకప్పటి నటి రోజా, ప్రస్తుతం మంత్రిగా ఏపీ రాజకీయాల్లో చాలా యాక్టివ్‌గా ఉంటున్నారు. దీంతో ఎక్కువగా తన నియోజకవర్గమైన నగరిలోనే నివాసం ఉంటున్నారు. ఇక సినిమా, టీవీ వాళ్ళు ఎవరికి తిరుపతి దర్శనం కావాలన్నా రోజా దగ్గరుండి మరీ అరేంజ్ చేస్తున్నారు. తాజాగా రమ్యకృష్ణ తిరుపతికి తన కుమారుడితో వచ్చి దర్శనం చేసుకుంది. అనంతరం నగరిలోని రోజా ఇంటికి వెళ్ళింది రమ్యకృష్ణ.రోజా ఇంట్లో రమ్యకృష్ణ కాసేపు ఉండి రోజాతో ముచ్చటించింది. రోజా తన ఇంటిని అంతా రమ్యకృష్ణకు చూపించింది. వెళ్లేముందు రోజా రమ్యకృష్ణకు స్పెషల్ గా బొట్టు పెట్టి, చీర పెట్టి పంపించింది. అలాగే తనతో దిగిన ఫోటోలు, రమ్యకృష్ణకు చీర పెట్టిన వీడియోని రోజా తన సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఆ ఫోటోలని షేర్ చేస్తూ రోజా ఎమోషనల్ పోస్ట్ చేసింది.



రోజా తన పోస్ట్ లో.. మంచి స్నేహితులు నక్షత్రాల లాంటి వాళ్ళు. దగ్గరగా చూడకపోయినా అవి ఎప్పుడూ అక్కడే ఉంటాయి. ఈ రోజు నా ఇంటికి వచ్చి చాలా అందంగా మార్చిన నా స్టార్ కి స్వాగతం. ఆ రోజుల్లో జీవితం ఎలా ఉండేదో, ఆ చిరునవ్వులు, మన వర్క్ అన్ని గుర్తు చేసుకొని సమయం గడిచిపోయింది. నా బెస్టీ రమ్యకృష్ణతో మళ్ళీ కనెక్ట్ అవ్వడం నాకు చాలా ఆనందంగా ఉంది అని తెలిపింది. దీంతో రోజా చేసిన ఈ పోస్ట్ వైరల్ గా మారగా వీరిద్దరూ ఉన్న ఫొటో కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.


Published by: Rathnasri Latha on Behale of RRR Media Patel Nagar chowrasta.. Amberpet.. Hyderabad.. Telangana. 500013 cell: 888643 1510, 9949 152838